క్లుప్తంగా

నూతన కార్యవర్గం ఎన్నిక



ఆర్మూర్‌టౌన్‌: పట్టణంలో నవనాథ్‌ కేబుల్‌ టీవీ నెట్‌వర్క్‌ ఆపరేటర్ల సంఘం నూతన కార్యవర్గం సోమవారం ఎన్నికై ంది. అధ్యక్షుడిగా రాంప్రసాద్‌, కార్యదర్శిగా ఈశ్వర్‌, ఉపాధ్యక్షుడిగా గుజ్జేటి రాము, సంయుక్త కార్యదర్శిగా బెన్కి గంగాధర్‌, కోశాధికారిగా లక్ష్మణ్‌, సలహాదారుడిగా ఓంప్రకాశ్‌ ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సభ్యులు సన్మానించారు. కేబుల్‌ ఆపరేటర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతన అధ్యక్ష, కార్యదర్శులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కేబుల్‌ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత



బాల్కొండ: మెండోరా మండలం కొడిచర్ల గ్రామానికి చెందిన దశరథ్‌ నరాల సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స కోసం హైదరాబాద్‌లోని నిమ్స్‌ ఆస్పత్రిలో చేరాడు. ఈ విషయాన్ని బీఆర్‌ఎస్‌ నాయకులు బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం నుంచి రూ. రెండు లక్షల ఎల్‌వోసీని మంజూరు చేయించారు. అందుకు సంబంధించిన కాపీని బాధిత కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

పచ్చలనడ్కుడ వాసికి ఉత్తమ యువరైతు పురస్కారం



వేల్పూర్‌: పచ్చలనడ్కుడ గ్రామానికి చెందిన కచ్చకాయల శ్రావణ్‌ పటేల్‌ అనే రైతు ఎమ్మెల్సీ కోదండరాం చేతుల మీదుగా ఉత్తమ యువరైతు పురస్కారం అందుకున్నాడు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌ రూట్స్‌ కళాశాల ఆడిటోరియంలో సేవ్‌ గ్లోబల్‌ ఫార్మర్స్‌ వారు నిర్వహించిన జాతీయ యువజన కార్యక్రమంలో ఈ అవార్డును అందజేసినట్లు శ్రావణ్‌ సోమవారం పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ.. యువరైతులు సంఘటితమై కొత్త రకపు వ్యవసాయం చేయాలని సూచించినట్లు వెల్లడించారు.

క్యాలెండర్‌ ఆవిష్కరణ



కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలో సోమవారం యశోబుద్ధ ఫౌండేషన్‌ సొసైటీ ఆఫ్‌ ఇండియా రూపొందించిన నూతన క్యాలెండర్‌ను అంబేడ్కర్‌ యువజన సంఘం సభ్యులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్‌ నర్సయ్య, సొసైటీ సభ్యులు రవీందర్‌ రత్నం, శంకర్‌, ఏవైఎస్‌ మండల అధ్యక్షుడు సుంకరి విజయ్‌కుమార్‌, నిమ్మ ప్రసాద్‌, సాయన్న, నరేశ్‌, నరేందర్‌, గంగారాం, శైలేందర్‌ తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌లో గల్లీ క్రికెట్‌ టోర్నమెంట్‌



బోధన్‌టౌన్‌: సంక్రాంతి సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్‌ కళాశాలలో యూత్‌ కాంగ్రెస్‌ నాయకులు గల్లీ క్రికెట్‌ టోర్నమెంట్‌ నిర్వహించారు. విజేతలకు డీసీసీ గెలిగెట్‌, కౌన్సిలర్‌ శరత్‌రెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో యూత్‌ కాంగ్రెస్‌ పట్టణ అధ్యక్షుడు తలారి నవీన్‌, కౌన్సిలర్లు ఇమ్రాన్‌, మీర్‌ నజీర్‌ అలీ, శ్రీకాంత్‌, పిట్ల సత్యం, నాయకులు దాము తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఆర్మూర్‌టౌన్‌: పెర్కిట్‌ ఆదర్శ పాఠశాలలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు హెచ్‌ఎం ఏవీఆర్‌ శ్యామ్‌ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2025–26 విద్యా సంవత్సరానికి ఆరో తరగతిలో వంద సీట్లు, ఏడు నుంచి పదో తరగతి వరకు ఖాళీల ప్రకారం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అర్హులు ఫిబ్రవరి 28వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

పట్టణానికి పండుగ శోభ

- సంక్రాంతికి సిద్ధమవుతున్న ప్రజలు
- నేడు మకర సంక్రాంతి



రంగులు విక్రయిస్తున్న వ్యాపారులు



పట్టణంలో పతంగులు కొనుగోలు చేస్తున్న యువకులు

ఆర్మూర్‌టౌన్‌: ఆర్మూర్‌ పట్టణంలో సంక్రాంతి పండుగ శోభ కనిపిస్తోంది. పట్టణ ప్రధాన రహదారి సోమవారం, కొనుగోలు, అమ్మకందారులతో కిటకిటలాడింది. సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఉపాధి, ఉద్యోగాల కోసం దూర ప్రాంతంలో ఉండే వారు తమ స్వగ్రామాలకు వస్తున్న సందర్భంలో బస్టాండ్‌ ప్రయాణికులతో రద్దీగా కనిపిస్తోంది. సంక్రాంతికి ప్రధానమైన పతంగులు, ముగ్గుల కోసం రంగుల అమ్మకాల సందడి ప్రారంభమైంది. రంగుల ప్యాకెట్లు రూ. 10, కిలో రూ.150 చొప్పున విక్రయిస్తున్నారు. పలుచోట్ల రోడ్లపై ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాళ్లలో ఆకర్షణీయమైన పతంగులు విక్రయిస్తున్నారు. వివిధ రాష్ట్రాల్లో తయారైన విభిన్న రూపాల్లో ఉన్న పతంగులు అందుబాటులో ఉండడంతో కొనుగోలు దారులు ఆసక్తి చూపుతున్నారు. గతేడాది కంటే ఈ ఏడాది పతంగుల ధరలు రెట్టింపయ్యాయని వ్యాపారులు పేర్కొంటున్నారు.

జాగ్రత్తలు పాటించాలి

ప్రమాదకరమైన మాంజాతో గాలిపటాలు ఎగురవేయద్దు. అలా చేస్తే చేతులు కోసుకుపోయే ప్రమాదం ఉంది. గాలిపటాలు ఎగిరేసేవారు రోడ్లపై, ప్రహరీ లేని ఇళ్లపై ఎగురవేయద్దు. తెగిన గాలి పటాల కోసం రోడ్లపై పరుగెత్తవద్దు. విద్యుత్‌ తీగలపై పడిన పతంగులు ముట్టుకోవద్దు. విద్యుత్‌ ప్రసారమై షాక్‌కు గురయ్యే ప్రమాదం ఉంది.

మూడు రోజుల పాటు..



మూడు రోజుల పాటు జరుపుకొనే పండుగ సంక్రాంతి. భోగి మంటలతో ప్రారంభమై సంక్రాంతి రోజున రంగవల్లులు, గాలి పటాలను ఎగురవేస్తూ కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకుంటాం.అలాగే ఆరోగ్యాన్ని అందజేసే పిండి వంటలు చేసుకోవడం పండగ ఆనవాయితీ.

–వన్నెల్‌దేవి లావణ్య, మున్సిపల్‌ చైర్‌పర్సన్‌, ఆర్మూర్‌

సంతోషంగా ఉంటుంది..



ఉన్నత విద్య, ఉద్యోగ నిమిత్తం ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డ వారు సంక్రాంతికి తమ స్వగ్రామాలకు చేరుకుని పండగను ఆనందంగా జరుపుకొంటారు. సంక్రాంతి పండుగను మా కుటుంబ సభ్యులందరం కలిసి ఒకే దగ్గర జరుపుకోవడం సంతోషంగా ఉంటుంది.

– లయ, మామిడిపల్లి

సంప్రదాయాలను కాపాడుకోవాలి



పచ్చలనడ్కుడలో బహుమతులు అందజేస్తున్న రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్‌ అన్వేష్‌రెడ్డి



ఆర్మూర్‌లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి

- ఆర్మూర్‌ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి
- గ్రామాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించిన స్వచ్ఛంద సంస్థ, యూత్‌ సభ్యులు



మామిడిపల్లిలో..

ఆర్మూర్‌టౌన్‌: ప్రజలు తెలుగు సంప్రదాయాలను కాపాడుకోవాలని ఆర్మూర్‌ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని హుస్నాబాద్‌ కాలనీలో త్రిపుర యూత్‌ క్లబ్‌ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ముగ్గుల పోటీలను పరిశీలించారు. ప్రజలు సంక్రాంతి వేడుకలను సంతోషంగా జరుపుకోవాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

పచ్చలనడ్కుడలో..

వేల్పూర్‌:పచ్చలనడ్కుడ ఉన్నత పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్‌ సుంకెట అన్వేష్‌రెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో టక్కర్‌ గంగాధర్‌,జి నర్సారెడ్డి,స్వరూప,భోజన్న,అలీం, నెహ్రూ, గంగారెడ్డి, రజనీకాంత్‌, మోహన్‌, కృపాల్‌, చిన్న ముత్తెన్న, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అలూర్‌లో..

పెర్కిట్‌: సంక్రాంతి సందర్భంగా ఆర్మూర్‌తో పాటు అలూర్‌ మండలంలో మహిళలకు సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. మామిడిపల్లిలోని ఆదర్శనగర్‌ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు కాలనీ కమిటీ అధ్యక్షుడు గడ్డం గోపి, ఉపాధ్యక్షుడు మద్దికుంట శ్రావణ్‌ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అరుణ్‌,బాల్‌రాజ్‌, డిష్‌ ప్రకాశ్‌, సొడ రవి,భూపేందర్‌, శ్యామ్‌, శరత్‌చంద్ర, వేణు, భార్గవ్‌ చిన్న, గంగా నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌ క్లబ్‌ ఆధ్వర్యంలో..

మోర్తాడ్‌: మండల కేంద్రంలో సంక్రాంతి సందర్భంగా లయన్స్‌ క్లబ్‌ ఆధ్వర్యంలో సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు మాజీ సర్పంచ్‌ భోగ ధరణి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్‌ ప్రతినిధులు గోపిడి సత్యనారాయణ, మామిడాల మనోహర్‌, రాజేశ్వర్‌ పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లిలో..

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని పద్మశాలి కల్యాణ మండపంలో పద్మశాలి సంఘ సభ్యులు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు సంఘ సభ్యులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో చింత తిరుపతి, రాజుల కృష్ణమురళి, నల్ల భూమేశ్వర్‌, ధరణి, శ్రీకంఠం, చింత హన్మంత్‌ తదితరులు పాల్గొన్నారు.

హంగర్గాలో..

రుద్రూర్‌: పొతంగల్‌ మండలం హంగర్గాలో ఆగ్రో కెమికల్‌ కంపెనీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.



మోర్తాడ్‌ లయన్స్‌ క్లబ్‌ ఆధ్వర్యంలో..



కమ్మర్‌పల్లిలో..

గ్రామాల్లో భోగి వేడుకలు

సాక్షి నెట్‌వర్క్‌: గ్రామాల్లో భోగి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఆర్మూర్‌, బాల్కొండ, బోధన్‌ నియోజకవర్గాల్లోని గ్రామాల్లో గ్రామస్తులు భోగి మంటలు వేశారు. పాడిపంటలు సమృద్ధిగా పండి చీడపీడలు ఆశించకుండా ఉండాలని ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండి అభివృద్ధి చెందాలని కాంక్షిస్తూ భోగిమంటలు వేశారు.



ముప్కాల్‌లో బసవన్నతో చిన్నారులు



వర్ని: సత్యనారాయణపురంలో..

సంక్షిప్తం

నియామకం

బాల్కొండ: బీసీ అధ్యాపకుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ముప్కాల్‌ మండలం వేంపల్లికి చెందిన భరత్‌ నియామకమైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు కాముని సుదర్శన్‌ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీ విద్యార్థి సంఘంలో కీలకంగా పని చేసి, విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు.

టాక్లీ గ్రామస్తుల ధర్నా

రుద్రూర్‌: నీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్‌ చేస్తూ కోటగిరి మండల కేంద్రంలోని అంబేడ్కర్‌ విగ్రహం ఎదుట టాక్లీ గ్రామస్తులు సోమవారం ధర్నా నిర్వహించారు. కొన్ని రోజులుగా నీటి సమస్య ఉందని జీపీలో విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్‌ చేశారు.

నేడు ఇస్సాపల్లిలో ముగ్గుల పోటీలు

పెర్కిట్‌: ఆర్మూర్‌ మండలం ఇస్సాపల్లిలో మంగళవారం ఈరవత్రి రాందాస్‌ ఎడ్యుకేషనల్‌ సర్వీసెస్‌ ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు ఫౌండేషన్‌ చైర్మన్‌ ఈరవత్రి రాజశేఖర్‌ తెలిపారు. పెర్కిట్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విజేతలకు నగదు బహుమతులు అందిస్తామన్నారు. సమావేశంలో సురేశ్‌, రాంప్రసాద్‌ పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

నవీపేట: మండలంలోని సిరన్‌పల్లిలో పేకాట స్థావరంపై దాడి చేసినట్లు ఎస్సై వినయ్‌ సోమవారం తెలిపారు. పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో పేకాట స్థావరంపై దాడి చేశామని అన్నారు. పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ. 3380 నగదును స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

జాతీయ స్థాయి క్రీడాకారిణికి సన్మానం



మాక్లూర్‌: ఆలిండియా నేషనల్‌ సాఫ్ట్‌బాల్‌ క్రీడల్లో గోల్డ్‌ మెడల్‌ సాధించిన మండలంలోని ఒడ్డెట్‌పల్లికి చెందిన దుద్దు కీర్తనను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. సుద్దపల్లి ఎస్సీ గురుకుల పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న కీర్తన జమ్ము కశ్మీర్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చి జట్టు విజయానికి కృషి చేసిందని అన్నారు. దీంతో గ్రామస్తులు ఆదివారం రాత్రి కీర్తనకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి గ్రామ పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు బడుగు సత్యం, రామడొల్ల ప్రవీణ్‌, చింతల మోహన్‌, ఇందూర్‌ ఒడ్డెన్న, వంగర చిరంజీవి, రమేశ్‌, వినయ్‌, సుధ, టి గంగాధర్‌, బండి ఒడ్డెన్న, సాయిలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కనుల పండువగా పల్లకీ సేవ



పెర్కిట్‌: కొటార్మూర్‌లోని శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో సోమవారం పౌర్ణమిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో నిర్వహించిన స్వామివారి పల్లకీ సేవ కనుల పండువగా సాగింది. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ప్రతి పౌర్ణమి రోజున పల్లకీ సేవ నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు విశాఖ గంగారెడ్డి, లోక దయాకర్‌రెడ్డి, లిక్కి గంగాధర్‌, జక్కుల మోహన్‌, వాక హరిప్రసాద్‌, రంగు నవీన్‌, రాజలింగం, దర్పాస్తు శ్యామ్‌, కాలనీ వాసులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సేవలు అభినందనీయం



రుద్రూర్‌: పొతంగల్‌ మండలం హంగర్గా ఫారం జీపీ కార్మికులకు మాజీ సర్పంచ్‌ ఎజాజ్‌ఖాన్‌ దుప్పట్లను సోమవారం అందజేశారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో, గ్రామాల్లో పరిశుభ్రతకు జీపీ కార్మికులు చేస్తున్న శ్రమ మరవలేనిదని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సజ్జిద్‌, బాపురావు, కిషన్‌, నాగు తదితరులు పాల్గొన్నారు.

సిద్ధుల గుట్టపై ప్రత్యేక పూజలు



ఆర్మూర్‌టౌన్‌: పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ ప్రాంతాల్లోని రామాలయం, దుర్గామాత, దత్తాత్రేయ, అయ్యప్ప, ఎల్లమ్మ, హనుమాన్‌ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంక్రాంతి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. నందీశ్వర మహారాజ్‌ స్వామివారి ఉత్సవ విగ్రహాలను పూజించి పల్లకి సేవ చేపట్టారు. కార్యక్రమంలో బి సుమ, పీసీ గంగారెడ్డి, కొడిగెల మల్లయ్య, చరణ్‌రెడ్డి, జిమ్మిరవి, సంధ్య, కొంతం మంజుల, హజారి సతీశ్‌, సిద్ధుల గుట్ట సేవా సమితి, భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా గోదారంగనాథుల కల్యాణం





జలాల్‌పూర్‌లో కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి, పూజలు చేస్తున్న భక్తులు

బాల్కొండ: బాల్కొండ, మెండోరా మండల కేంద్రంలోని రంగనాథుని ఆలయాల్లో సోమవారం గోదారంగనాథుల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. బాల్కొండ మండలం జలాల్‌పూర్‌లో ఉన్న రంగనాథుని ఆలయంలో, మెండోరా మండల కేంద్రంలోని వేంకటేశ్వరుని ఆలయంలో గోదారంగనాథుల కల్యాణం చేపట్టారు. భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. జలాల్‌పూర్‌లోని గోదారంగనాథుల ఆలయంలో బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్‌ రాష్ట్ర చైర్మన్‌ మానాల మోహన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏలెటి మల్లికార్జున్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. గోదారంగనాథుల కల్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. వీరిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమాల్లో పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



మల్లికార్జున్‌రెడ్డిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

ఔన్నత్యాన్ని చాటిన జలాల్‌పూర్‌ వాసులు

జలాల్‌పూర్‌లోని రంగనాథుడి ఆలయం కోర్కెలు తీర్చే దేవుడిగా ప్రసిద్ధి చెందింది. దీంతో ఆ ఆలయానికి హైదరాబాద్‌ లాంటి సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహిస్తారు. దీంతో జలాల్‌పూర్‌ గ్రామవాసులు మధ్యాహ్నం మూడు గంటల వరకు ఆలయంలోకి వెళ్లకుండ, ఇతర గ్రామాల నుంచి వచ్చే భక్తులకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు. దీంతో మూడు గంటల తర్వాత ఆ గ్రామ ప్రజలు ఆలయంలో పూజలు నిర్వహించారు.

కుద్వాన్‌పూర్‌లో..

నందిపేట్‌: మండలంలంలోని కుద్వాన్‌పూర్‌లో గోదారంగనాథుల కల్యాణం సోమవారం వైభవంగా జరిగింది. ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆర్మూర్‌ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌ రెడ్డి పాల్గొని స్వామి వారి కల్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేవాలయాలను రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అనంతరం ఆలయ, గ్రామ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో వీడీసీ, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా



మెండోరా మండల కేంద్రంలో వేంకటేశ్వర ఆలయ కల్యాణ మండపాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

బాల్కొండ: బాల్కొండ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం మెండోరా మండల కేంద్రంలో వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మించిన కల్యాణ మండపాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్‌ శేఖర్‌రెడ్డి, వేల్పూర్‌ మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ ముత్యంరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్‌ఎస్‌

కమ్మర్‌పల్లి: పార్టీ సభ్యత్వం కలిగిన కార్యకర్తలకు, నాయకులకు బీఆర్‌ఎస్‌ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. కమ్మర్‌పల్లి మండలం బషీరాబాద్‌కు చెందిన బీఆర్‌ఎస్‌ పార్టీ మహిళా కార్యకర్త ఆకుల లావణ్య రోడ్డు ప్రమాదంలో మరణించగా, పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా ద్వారా మంజూరైన రూ. 2 లక్షల చెక్కును మృతురాలి భర్త లింగన్నకు అందజేశారు. నాయకులు ఏనుగు గంగారెడ్డి, మహేశ్‌, బాశెట్టి గంగాధర్‌, ప్రశాంత్‌, దేవేందర్‌, తిరుపతి పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్‌



పీవీఆర్‌ మల్టీప్లెక్స్‌ (ఆర్మూర్‌)

స్క్రీన్‌-1 –	గేమ్‌ ఛేంజర్‌(తెలుగు)- 12.00 సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)- 3.30, 10.40 పుష్ప-2(తెలుగు)-6.35
పుష్ప-2(తెలుగు)-6.40	
స్క్రీన్‌-2 –	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)- 10.00,1.05,4.10,7.15,10.20
స్క్రీన్‌-3–	డాకు మహారాజు (తెలుగు)- 10.05, 1.15,4.25,7.35,10.45
స్క్రీన్‌-4	గేమ్‌ ఛేంజర్‌(తెలుగు)- 11.00, 2.30, 6.00 సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)-9.30

ఉషా ప్రసాద్‌ మల్టీప్లెక్స్‌ (గీతా ఏషియన్‌)

స్క్రీన్‌-1	సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)-11.00, 1.40,4.30,7.30, 10.20
స్క్రీన్‌-2	గేమ్‌ఛేంజర్‌(తెలుగు)-10.20, 1.20,4.30,7.30,10.30
స్క్రీన్‌-3	డాకుమహారాజు(తెలుగు)-11.00, 1.35,4.25, 7.20, 10.20

పీవీఆర్‌ మల్టీప్లెక్స్‌ (వేణు మాల్‌)

స్క్రీన్‌-1	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)- 10.00,1.05, 4.10,7.15,10.20
స్క్రీన్‌-2	డాకు మహారాజు (తెలుగు)- 10.10, 1.20, 4.30, 7.40, 10.50
స్క్రీన్‌-3	గేమ్‌ ఛేంజర్‌(తెలుగు)- 11.50, 3.20, 6.50,10.20
స్క్రీన్‌ -4	పుష్ప-02(తెలుగు)-10.25, 6.00, 10.05 -గేమ్‌ ఛేంజర్‌(తెలుగు)-2.30
లలితామహల్‌	గేమ్‌ ఛేంజర్‌(తెలుగు)
దేవి	డాకు మహారాజు(తెలుగు)
నటరాజ్‌	గేమ్‌ ఛేంజర్‌(హిందీ)
విజయ్‌	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్‌	80,500	వెండి(కిలో)	95,000
22 క్యారెట్స్‌	74,280	– నిజామాబాద్‌ బిజినెస్‌	

మాంసం ధరలు

చికెన్‌	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్‌	180
		లైవ్‌	140
స్కిన్‌లెస్‌	220	మటన్‌	800

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

99122 20764
90102 86628 (నిజామాబాద్‌)
94920 10949 (బోధన్‌, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్‌)

Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్‌ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.

ఆర్మూర్‌ సి. ప్రభాకర్‌ ACO : 9010585333
నిజామాబాద్‌ అర్బన్‌ & రూరల్‌ జి. రాంనాథ్‌ : 9849180084
బాల్కొండ ప్రవీణ్‌ : 7893150102
బోధన్‌ ఎ.శివ : 9848956776
టోల్‌ ఫ్రీ నెం. 1800 425 9899